


18వ వసంతంలోకి...
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు 8

ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా

# సహించేది లేదు



- ఫిర్యాదులు రుజువైతే ఏజెన్సీ లైసెన్సుల రద్దుకూ వెనుకాడం
- దీపం-2 అమలు ప్రగతికి లబ్ధిదారుల సంతృప్తే గీటురాయి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ : దీపం-2 పథకం ద్వారా అందించే ఉచిత గ్యాస్ సిలిండర్లకు లబ్ధిదారుల నుంచి అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా సహించేది లేదని, ఫిర్యాదులు రుజువైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దుచేస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. జిల్లాలో దీపం-2 పథకం అమలు, ఐవీఆర్ఎస్ సర్వే నివేదికలు, ఫిర్యాదులపై చర్యలు తదితరాలపై చర్చించేందుకు కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్లో

మిగతా 2లో...

ప్రశాంత వాతావరణంలో..

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో






ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ

## పూర్తిస్థాయిలో చేయాలి

వివరాలు 2లో...



అభివృద్ధికి తోడ్పాటుగా

## ఆలపాటిని గెలిపించండి

ఎయిడెడ్ విద్యాసంస్థలను జగన్ నిర్వీర్యం చేశారు

ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ గద్దె అనురాధ ప్రచారం



వివరాలు 8లో..





## ప్రతిఒక్కరికీ బాధ్యతాయుత ఆర్థిక క్రమశిక్షణ ముఖ్యం

### ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్, బ్యాంకర్లు

**విజయవాడ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** ఆర్‌బీఐ–ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు (ఫిబ్రవరి 24–ఫిబ్రవరి 28) సందర్భంగా సోమవారం విజయవాడ నోవాటెల్‌లో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్.. బ్యాంకింగ్ అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. 2016 నుంచి ఆర్‌బీఐ ఏటా అక్షరాస్యత వారోత్సవాలను ప్రత్యేక ఇతివృత్తంతో నిర్వహిస్తోందని.. ఈ ఏడాది ఆర్థిక అక్షరాస్యత: మహిళల శ్రేయస్సు ఇతివృత్తంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ తెలిపారు. సమాజంలో మహిళల బహుముఖ పాత్రను పరిగణనలోకి తీసుకుని వారికి ఆర్థిక అక్షరాస్యతకు ప్రాధాన్యత ఇవ్వడం ఈ ఇతివృత్తం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనతో ఉన్నతంగా ఎదగాలన్నారు. బ్యాంకులు ద్వారా అందుతున్న పథకాలు, సేవలను సర్కైన విధంగా అర్థం చేసుకొని ఉపయోగించుకోవాలని వివిధ బ్యాంకుల అధికారులు సూచించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకు లింకేజీతో అమలు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకొని వాటి ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు. చిన్న వయసు నుంచే ఆర్థిక క్రమశిక్షణ పెంపొందించుకోవాలని సేవింగ్స్, బడ్జెటింగ్, సైబర్ భద్రత తదితరాలపై దృష్టిసారించాలని సూచించారు. ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల సేవలను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్, సిడ్బీ, ఎస్ఎల్‌బీసీ, వివిధ బ్యాంకుల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం

### పోస్టర్లను అతికించుట నిషేదం

### కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం అయినందున బహిరంగంగా బ్యానర్లు పోస్టర్లు ఫ్లెక్సీలు అతికించడం నిషేధమని తెలిపిన నియమ నిబంధనలను అతిక్రమించిన ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సోమవారం ఉదయం 50 వేల రూపాయల జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాలను వికృతీకరించడం నివారణ, అశ్లీల, అభ్యంతరకరమైన పోస్టర్లు, ప్రకటనల నిషేధ చట్టం, 1997 (1997లోని చట్టం 28)ని అనుసరించి విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం అయినందున కొన్ని నియమ నిబంధనలను పాటించవలసివుంటుంది. ఇందులో భాగంగా విజయవాడ నగరం లో ప్రజారోగ్యం, పర్యావరణ పరిస్థితులు ద్రుష్టిలో వుంచుకొని, నగర సుందరీకరణను కాపాడుకొనుటకు నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు భవనములు/ ప్రహరి గోడలు/ట్రాఫిక్ డివైడర్లు/ కరెంటు పోల్స్/ ట్రాఫిక్ ఇలాండ్స్ / ఫ్లైఓవర్లు/ బ్రిడ్జిలు తదితర ప్రాంతములలో పోస్టర్లను అతికించుట నిషేదం అని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఇకపై ఏదైనా సంస్థల వారు తమ ప్రకటనల నిమిత్తము వాల్ పోస్టర్లను నగరంలో పైన వుదహరించిన విదముగా ఎక్కడైనా అతికించిన యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోనబడునని, వారి వద్ద నుండి అనగా ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారి నుండి ఒక లక్ష రూపాయల వరుకు గరిష్ట పేనాలిటి వసూలు చేయుబడునని, నగరంలో ఇప్పటికె పైన ఉదహరించిన ప్రాంతములలో పోస్టర్లను అతికించిన, ప్రింటింగ్ చేసిన వారలను గుర్తించటమైనదని, వారందరిపై తదుపరి చర్యలను తెసుకోనుట, క్రిమినల్ కేసులు నమోదుచేయుట జరుగుతుంది అని సదరు ప్రకటన దారులు/ప్రింటింగ్ ప్రెస్ వారికీ గమనించగలరని కమిషనర్ కోరారు.

## ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా సహించేది లేదు



(మొదటిపేజీ తరువాయి)

సమావేశం జరిగింది. పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో పాటు వివిధ ఎల్‌పీజీ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపం–2 పథకాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలుచేసే విషయంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించిందని, పథకం అమలు ప్రగతికి లబ్ధిదారుల సంతృప్తే గీటురాయని, దీపం పథకం కింద ఉచితంగా పొందుతున్న సిలిండర్లకు లబ్ధిదారులు తాము చెల్లించిన నగదు 48 గంటల్లో తమ ఖాతాల్లో జమవుతోందన్నారు. ఇప్పటివరకు పథకం ద్వారా 4,05,611 మంది ఖాతాల్లో దాదాపు రూ. 32.19 కోట్లు జమయిందన్నారు. అయితే ఉచిత గ్యాస్ పథకం కింద ముందు చెల్లించే అసలు బిల్లుకు అదనంగా డెలివరీ బాయ్స్ కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని.. ఇలాంటి ఫిర్యాదులకు సంబంధిత గ్యాస్ ఏజెన్సీ డీలర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఐవీఆర్ఎస్ సర్వే ఆధారంగా మొదటి విడతలో తొమ్మిది మంది ఎల్‌పీజీ డీలర్లకు, రెండోవిడతలో అయిదు మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న 52 ఏజెన్సీలు నిబద్ధతతో సేవలందించాలని, ఏవైనా అవకతవకలకు పాల్పడితే ఏపీ పెట్రోలియం ప్రొడక్ట్స్ యాక్ట్, ఎంఆర్‌పీ యాక్ట్ తదితరాల ద్వారా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్యాస్ వినియోగదారులు.. రశీదులో ముద్రించియున్న ధరకంటే అదనంగా ఒక్క రూపాయికూడా చెల్లించనవసరం లేదని, అదేవిధంగా వినియోగదారుడు గ్యాస్ సిలిండర్ తీసుకునే సమయంలో తూకంలో తేడా ఉన్నట్లు అనుమానం ఉంటే సదరు డెలివరీ బాయ్స్ ద్వారా తూకాన్ని సరిచూసుకోవచ్చన్నారు. పౌర సరఫరాలు, తూనికలు–కొలతల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలను ముమ్మరం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ కృష్ణచైతన్యతో పాటు ఎల్‌పీజీ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ నెల 27న కృష్ణా–గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ సోమవారం నగరంలోని పటమట బాలుర ఉన్నత పాఠశాల, లయోలా కళశాలలోని వివిధ పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాల కల్పన విషయంలో ఎలాం టి లోటుపాట్లు ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రలోభాలకు తావులేని, స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతోందని.. ఇందులో భాగంగా వివిధ పోలింగ్ స్టేషన్లను సందర్శించి.. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రతా చర్యలు, వెబ్‌క్యాస్టింగ్ తదితరాలపైనా మార్గనిర్దేశనం చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో మొత్తం 112 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఒకరు చొప్పున మొత్తం 112 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించి శిక్షణ కూడా ఇచ్చినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. తనిఖీల్లో కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు ఉన్నారు.

### మద్యం దుకాణాలను 48 గంటలపాటు మూసి ఉంచాలి..

**- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు**

ఈ నెల 27న కృష్ణా–గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వీలుగా జిల్లా పరిధిలో ఎక్కడా మద్యం అమ్మకాలు జరక్కుండా అన్ని రకాల మద్యం దుకాణాలను 48 గంటలపాటు మూసి ఉంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 135 సీ ప్రకారం ఈసీఐ, ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఆదేశాలివ్వడం జరిగిందని.. ఈనెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుందన్నారు. మద్యం అమ్మకాల నిషేధ ఉత్తర్వుల కచ్చిత అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారిని ఆదేశించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో చేయాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో చేయాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, దుర్గా ఘాట్, పున్నమి ఘాట్, భవాని ఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా వచ్చే భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలు అన్ని కల్పించాలని, ఘాట్ల వద్ద పారిశుధ్య నిర్వహణ కోరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఘాట్లలో శాశ్వత చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని, ఘాట్ల పారిశుధ్యం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిత్యం పారిశుధ్య నిర్వహణ జరుగుతూ ఉండాలని, ఘాట్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భవానిపురంలో గల విజయవాడ నగరపాలక సంస్థ వారి మొరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావాలని వాటిలో ఉన్న మరమ్మతులు సరిచేసి సత్వరమే ప్రజలకు అందుబాటు తీసుకొచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పున్నమి ఘాట్ లో గ్రీనరీ పెంచి, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేటట్టు చూసుకోవాలని అధికారం ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ ఖాళీ స్థలాలలో ప్రజలకు ఆహ్లాదపరిచే విధంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్ లో ప్రాజెక్టులు తెచ్చే విధంగా అధికారులను చర్యలు తీసుకోమని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూ సి డి)పి వెంకటనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, శానిటరీ సూపర్వైజర్లు ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# కంటి కాన్సర్ పై మరింత అవగాహన పెంచుకోవాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** కంటికి క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎల్ వీపీఈఐ వైద్యులు డాక్టర్ అనూష గంగూలీ తెలిపారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో సోమవారం కంటి క్యాన్సర్ సవాళ్లు, చికిత్స అనే అంశాలపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ చాలా మంది కాన్సరు ఊపిరితిత్తులు, రొమ్ము, లేదా చర్మానికి సంబంధించినదని అనుకుంటారని, కానీ కాన్సరు కళ్ళను కూడా ప్రభావితం చేస్తుందన్నారు. కంటి కాన్సర్ అరుదయినప్పటికీ, త్వరితంగా గుర్తించకపోతే అది ప్రాణాంతకం కావచ్చు, శాశ్వతంగా చూపు పోవడానికి లేదా కంటిని పూర్తిగా తీసివేయడానికి దారితీయవచ్చునన్నారు. దురదృష్టవశాత్తూ, అవగాహనా లోపం చాలా కేసులు తీవ్రమైన దశలో గుర్తించబడటానికి దారితీస్తున్నదన్నారు. ఆ దశలో చికిత్స కష్టతరం అవుతుందన్నారు. కంటి కాన్సర్ కేసులు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా బాల్య కంటి కాన్సర్ల అధికమవుతున్నాయన్నారు. పిల్లలలో ప్రాణాంతకమైన కంటి కాన్సర్ రెటినోబ్లాస్టోమా ఇతర దేశాలకంటే భారతదేశంలో ఎక్కువగా ఉన్నదని, ప్రపంచవ్యాప్తంగా రెటినోబ్లాస్టోమాకేసులలో అత్యధిక సంఖ్య ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే నమోదవుతున్నాయన్నారు. పెద్దవారిలో ఉన్న సాధారణ కంటి కాన్సరులలో ఆక్యులర్ సర్ఫేస్ స్క్వామస్ నియోప్లాసియా (ఓఎస్ఎస్ఎన్) సెబాసియస్ గ్లాండ్ కార్సినోమా ఉన్నాయని, 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిలో ఓఎస్ఎస్ఎన్ ప్రధాన కంటి క్యాన్సర్గా ఉందన్నారు. జన్యుపర కుటుంబ కారకాలు, యూవీకి గురికావడం, రోగ నిరోధకశక్తి తగ్గిన పరిస్థితులు ధూమపానం వంటి వ్యక్తిగత అలవాట్లతో సహ వివిధ ప్రమాద కారకాలవలన కంటి కాన్సర్లు అభివృద్ధి చెందుతాయన్నారు. లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవచ్చునని, ఇది కంటి కాన్సరును త్వరగా గుర్తించడంలో ఉన్న పెద్ద సవాళ్ళలో ఒకటి అన్నారు. తరచుగా ఇది క్రమబద్ధమైన కంటి పరీక్షలలో బయటపడుతుందని, త్వరిత నిర్ధారణకు క్రమబద్ధమైన కంటి పరీక్షలు చాలా ముఖ్యం అని చెప్పారు. కంటిలో ఒక తెల్లని ప్రతిబింబం (రెటినోబ్లాస్టోమా ముఖ్య సంకేతం), చెదిరిన చూపు లేదా ఉన్నట్లుండి చూపు పోవడం ఐరిస్ (కంటిలోని రంగు భాగం) పై ఒక నల్లని లేదా పెరుగుతున్న మచ్చ ఒక కన్ను ఉబ్బడం లేదా కంటి ఆకారంలో ఉన్నట్లుండి మార్పు కనురెప్పపై లేదా కంటి చుట్టూ ఒక గడ్డ కాంతి మెరుపులు, వంపు తిరిగిన గీతలు లేదా తేలియాడే మచ్చలను చూడటం కంటి ఎరుపుదనం, దీర్ఘకాలంగా చికాకు లేదా ఇన్ఫ్లమేషన్ కంటిలో లేదా కంటి చుట్టూ నొప్పి అనేవి కొన్ని లక్షణాలని చెప్పారు. ఎల్వీపీఈఐలో అధునాతనమైన వైద్య పద్ధతుల్లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## ఎపిక్ రుచితో కేఎఫ్సీ బోన్లెస్ రేంజ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** కేఎఫ్సీ క్రిస్పీ, ఫింగర్ లికిన్ గుడ్ బోన్లెస్ రేంజ్ ద్వారా రూ.99 నుంచి ప్రారంభమయ్యే చికెన్ లవర్స్ కేఎఫ్సీ బెస్ట్ సెల్లింగ్ మెనూ నుంచి రెండు రుచికరమైన బోన్లెస్ ఎంపికలను ఆస్వాదించవచ్చు. మృదువుగా, సుగంధ ద్రవ్యాల మిశ్రమంతో పూత పూయబడిన బోన్లెస్ చికెన్ స్ట్రిప్స్ బోల్డ్ క్రిస్పీ అల్టిమేట్ స్నాక్గా నిలుస్తాయి. బైట్-సైజ్లో ఏదైనా తినాలని కోరుకునే చికెన్ ప్రియుల కోసం, అద్భుతమైన రుచికరమైన చికెన్ పాప్కార్న్ను ఎంచుకుని పాప్ చేయొచ్చు. ఇది బయట చాలా క్రిస్పీగా, లోపల జ్యూసిగా ఉంటుంది. ప్రతి బైట్లోనూ కేఎఫ్సీ సిగ్నేచర్ ఎపిక్ రుచిని అందిస్తుంది. కేఎఫ్సీ యాప్ ద్వారా లేదా వెబ్సైట్లో, 1200 పైగా కేఎఫ్సీ రెస్టారెంట్లలో డైన్-ఇన్, టేక్అవే ద్వారా కేఎఫ్సీ బోన్లెస్రేంజ్ను ఆస్వాదించవచ్చు.

## 'దశాబ్దపు వ్యాపార నాయకుడు' అవార్డును అందుకున్న జెఎస్డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్



**అమరావతి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** జెఎస్ డబ్ల్యు గ్రూప్ను ప్రపంచ సమ్మేళనంగా విస్తరించ డంలో ఆయన చేసిన పరివర్తన నాయకత్వానికి గుర్తింపుగా, జెఎస్డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్కు 15వ ఎఐఎంఎ మేనేజింగ్ ఇండియా అవార్డులలో 'దశాబ్దపు వ్యాపార నాయకుడు' గౌరవం లభించింది. ఈ అవార్డును ఈరోజు ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, గౌరవ అతిథి వాణిజ్యం, పరిశ్రమలుబీ ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమక్షంలో జిందాల్కు ప్రదానం చేశారు. ఈ ప్రశంసా పత్రాన్ని కెపిఎంజి ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యెజ్ది నాగ్పోర్వాలా చదివారు. జిందాల్ నాయకత్వంలో, జెఎస్డబ్ల్యు గ్రూప్ అద్భుతమైన వృద్ధిని సాధించింది, దాని ఆదాయాలు యూఎస్ డాలర్ 24 బిలియన్లకు రెట్టింపు అయ్యాయి. ఆయన వ్యూహాత్మక దృక్పథం జెఎస్ డబ్ల్యూ తన వార్షిక ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని దాదాపు మూడు రెట్లు పెంచి 39 మిలియన్ టన్నులకు చేరుకొంది, అదే సమయంలో పునరుత్పాదక ఇంధనం, సిమెంట్ తయారీలో ఆ గ్రూప్ను ప్రధాన శక్తిగా స్థాపించింది. జెఎస్డబ్ల్యు గ్రూప్ను భారతదేశ మౌలిక సదుపాయాల ఆధునీకరణ చొరవలతో అనుసంధానించడంలో జిందాల్ కీలక పాత్రను ఈ అవార్డు గుర్తిస్తుంది. ఆయన నాయకత్వంలో, జెఎస్డబ్ల్యు భారతదేశ ఓడరేవుల రంగంలో రెండవ అతిపెద్ద ప్రైవేట్ సంస్థగా అవతరించింది, అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, సైనిక డ్రోన్లు వంటి భవిష్యత్తు-కేంద్రీకృత రంగాలలోకి కూడా అడుగుపెట్టింది. ఆల్ ఇండియా మేనేజ్మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) మేనేజింగ్ ఇండియా అవార్డులు భారతదేశ వ్యాపార రంగానికి అత్యుత్తమ సహకారాన్ని జరుపుకుంటాయి. ఈ 15వ ఎడిషన్ అవార్డుల కోసం ప్రముఖ అవార్డు గ్రహీతలు, పరిశ్రమ నాయకులు, ఏఐఎంఏ ఆఫీస్ బేరర్లను ఈ వేడుక ఒకచోట చేర్చింది.

## కురుమద్దాలి స్కిల్ హబ్లో ఉచిత శిక్షణా తరగతులు

**పామర్రు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పామర్రు మండలం కురుమద్దాలి లోని రూరల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ అనే కోర్సులో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. మార్చి 1వ తేదీ ఉదయం 10గంటలకు ఉచిత శిక్షణ తరగతులు మొదలవుతాయన్నారు. ఈ స్కిల్ హబ్లో అభ్యర్థులకు 3 నెలలు పాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించునున్నట్లు ఆయన తెలిపారు. ఈ కోర్స్కు 10వ తరగతి ఆపైన చదివిన నిరుద్యోగ యువతీయువకులు అర్హులని పేర్కొంటూ ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్లతో హాజరు కావాలని, అభ్యర్థులు ఈ లింక్ tinyurl.com/skillhubkurumaddaliలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 8074370846 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

## ఆలపాటిని గెలిపించాలంటూ విస్తృత ప్రచారం



**పెదపారుపూడి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :** ఈనెల 27న జరగనున్న కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సోమవారం పెదపారుపూడి మండల పరిధిలోని వెంట్రప్రగడ, వానపాముల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, సచివాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), స్థానిక శాసనసభ్యులు కుమార్ రాజా సోదరులు వర్ల చాణిక్య, వర్ల చైతన్య, స్థానిక నాయకులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరిశుద్ధ అంద్రేయ సి.యస్.ఐ దేవాలయ ప్రతి స్థాపన




**చందర్లపాడు, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** మండలంలోని బొబ్బిళ్లపాడు గ్రామంలో పరిశుద్ధ అంద్రేయ సి.యస్.ఐ దేవాలయం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అనంతరం పరిశుద్ధ దేవాలయ నిర్వాహకులకు, భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్నలియాస్ బిషప్ దంపతులు, క్రైస్తవ మత పెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై ఇంటింటి ప్రచారం



**పమిడిముక్కల ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని పలు గ్రామాల్లో అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త విధానాన్ని వారికి వివరిస్తూ ఏఏ వస్తువులు ఆయా విభాగాల కిందకు వస్తాయో వివరిస్తున్నారు. తడి చెత్త, పొడి చెత్తలను వేరుగా వేరుగా ఉంచి తమ సిబ్బంది ఇళ్ళకు వచ్చినప్పుడు వారికి వేరువేరుగా వాటిని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై తాము చేస్తున్న పనులను వివరిస్తూ ప్రజలను కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నారు. తద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించి అంటురోగాలు ప్రబలకుండా జాగ్రత్త వహించే అవకాశం కలుగుతుందని వివరిస్తున్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో తమకు సహకారం అందించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరుతున్నారు. సోమవారం మండల కేంద్రమైన పమిడిముక్కల లో పంచాయతీ కార్యదర్శి ఎస్.రమేష్, ఏఎన్ఎం కె.వెంకటలక్ష్మి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరిచారు.

## రైతులకు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రైతులు తమ భూములకు ఐడీ నంబర్ తప్పని సరిగా పొందాలని కోరుతూ వ్యవసాయాధికారులు విన్నకోట గ్రామంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఎల్.సునీల్ మాట్లాడుతూ రైతు సేవాకేంద్రాల్లో ప్రతి రైతు తమ పొలాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ ఐడీ నంబర్ ఉంటేనే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ, భీమా వంటివి వర్తిస్తాయని వివరించారు. పట్టాదార్ పాస్ బుక్, ఆధార్, బ్యాంకు అక్కౌంట్, మొబైల్ తీసుకుని రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

# భవన,ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి




**జగ్గయ్యపేట,ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన ఎన్నో దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం చేపట్టిన తప్పుడు విధానాల వల్ల నిర్వీర్యం అయిందని దుయ్యబట్టారు. పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా కార్మిక సంక్షేమ బోర్డు లో ఉన్న సుమారు 1200 కోట్ల రూపాయలను దారి మళ్లించారని వారు తెలిపారు. భవన, ఇతర నిర్మాణ రంగాలలో పని చేస్తున్న కార్మికులకు, వారి కుటుంబాలకు న్యాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్మికులకు పని, ఆరోగ్య, ఆహార భద్రత కల్పించాలని, కార్మికులకు సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం సంభవించినా, అంగవైకల్యం కలిగినా వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం, సబ్సిడీతో కూడిన రుణాలు, పిల్లల చదువులకు సహాయం, వైద్య, గృహ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్మిక సంక్షేమ బోర్డును ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, దారి మళ్లించిన నిధులను వెంటనే సంక్షేమ బోర్డు కు జమచేసి, పెండింగ్ లో ఉన్న 46 వేలకు పైగా క్లెయిములను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, వేముల శ్రీను,బత్తుల వెంకటేశ్వర్లు, చిక్కం నాగేశ్వరరావు, నీలకంఠం నరసింహ రావు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీకరమైన సముద్రం అలల మధ్యలో కొలువైన స్తంభేశ్వర్ మహాదేవ్ ఆలయం



పాండవులు ప్రతిష్ఠించిన శివలింగం



సముద్రంలో మునిగి తేలే శివలింగం



గుజరాత్ సముద్రంలో స్తంభేశ్వర్ మహాదేవ్ శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు



సముద్రంలో అంతర్ధానం కాకముందు భక్తులు దర్శిస్తున్న స్తంబేశ్వర్ మహాదేవ్ టెంపుల్



ఇది మైదానం కాదు, గుజరాత్ రాష్ట్రంలో వున్న సముద్రం. ప్రతిరోజూ ఉదయం 11 గం. నుండి రాత్రి 7 గం. వరకు సముద్రం దాదాపు 5 కి.మి. దూరం అంతర్ధానం అవుతుంది. ఇది ఆ వింత దృశ్యం. ! (ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్.,)

## నిష్కళంక మహాదేవ్‌కు ఎస్.ఎస్.ఆర్. అభిషేకం

**అమరావతి మేజర్ న్యూస్ :** హిందూ దేవాలయాలు కొండల్లో గుహల్లో, పర్వత ప్రాంతాలలో, జలపాతాలు, నదుల సమీపంలో అందమైన ప్రకృతి మధ్యలో కొలువై వుంటాయి. అయితే అందుకు భిన్నంగా భీకరమైన అలల మధ్య రోజుకు రెండు పర్యాయాలు అదృశ్యమయ్యే మహాదేవ్ ఆలయం గుజరాత్ రాష్ట్రంలో వడోదరా (బరోడా) నుంచి 50కి.మి. దూరంలోని కవికంబోయి అనే గ్రామంలో వున్నది. గుజరాత్ రాజధాని నగరం గాంధీనగర్ నుండి 175 కి.మి. దూరంలోని జాంబూసర్ లోని కావికంబోయి గ్రామంలో వున్నది. అక్కడి అరేబియా సముద్రతీరంలో వున్న ఈ ఆలయం గురించి స్కంద పురాణంలో కూడా చెప్పబడిన పురాతన ఈ ఆలయం ప్రపంచంలో భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది! శివుడు అభిషేక ప్రియుడు నిత్యం సముద్రుడు ఆయనను అభిషేకిస్తాడు. ఈ ఆలయాన్ని "నిష్కళంక మహాదేవ్ ఆలయం" అని కూడా పిలుస్తారు. మునిగి తేలుతున్న ఈ ఆలయాన్ని, ఈ వింతను దర్శించేందుకు పర్యాటకులు, భక్తులు వేచివుంటారు. రాత్రి 7 గం.ల నుండి ఉ.11గం.ల వరకు ఈ ఆలయం సముద్రంలో మునిగివుంటుంది. ఆలయంపైన వున్న జెండా మాత్రమే కనబడుతుంది. ఉదయం 11గం.ల నుండి సముద్రం కొద్దికొద్దిగా అదృశ్యం అవుతుంది. దాదాపు 5 కి.మి. దూరం వరకు సముద్రం కనపడదు. ఈ వింతను చూసేందుకు భక్తులు ఉదయం 7 గం. నుండి రాత్రి 7 గం. వరకు సముద్రం వద్ద గడుపుతారు. ఈ సమయంలో సముద్రం వొడ్డున గుర్రపు స్వారీ చేస్తారు. కుటుంబ సభ్యులతో పాటు ఇక్కడకు వచ్చి గడుపుతారు.

### శ్రీకృష్ణుని ఉపదేశం, స్కంద పురాణం కథనం

స్తంభేశ్వర్ మహాదేవ్, నిష్కళంక మహాదేవ్ టెంపుల్ అని కూడా పిలుస్తారు. తెలిసో తెలియకో చేసిన పాపాలను, కళంకాలను ఇక్కడి మహాదేవుడు పరిహరిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకు కారణం లేకపోలేదు. పాండవుల కురుక్షేత్ర సంగ్రామం అనంతరం వారు తమ పాపాలు ఎలా పోగొట్టుకోవాలని యోచిస్తున్న తరుణంలో శ్రీకృష్ణ భగవానుడు పాండవులకు తరుణోపాయం ఈ విధంగా చెప్పాడు. నల్లని గుర్రానికి నల్లని జెండా ఆవిష్కరించి దాని వెనుక వెళ్ళాలని, ఎక్కడ గుర్రం, జెండా తెల్లగా మారుతాయో అక్కడ పరమేశ్వరుని లింగ ప్రతిష్ట చేయమని చెప్పారు. అదేవిధంగా పాండవులు చేయగా అరేబియా సముద్రంలో సముద్రం వరకు వెళ్ళిన గుర్రం, జెండా తెల్లగా మారింది. దీనితో పాండవులు ఇక్కడ మహాదేవుని శివలింగ ప్రతిష్ట చేయడంతో వారి పాపాలు పరిహారం అయ్యాయని పురాణ కథనం. అలాగే తారకాసురుడు అనే రాక్షసుడు ఎంతో గొప్ప శివ భక్తుడు. అతన్ని కుమార స్వామి చంపాడు. అయితే తన పాప పరిహారం కోసం ఇక్కడకు వచ్చి పరమేశ్వరుని సేవించినట్లు స్కంద పురాణం చెబుతోంది. ఏది ఏమైనా రోజుకు రెండు పర్యాయాలు అదృశ్యమయ్యే నిష్కళంక మహాదేవ్ (స్తంభేశ్వర్ మహాదేవ్) ఆలయాన్ని దర్శించడం మన పూర్వజన్మ సుకృతం అనవచ్చు !

ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. దర్శించిన స్తంభేశ్వర్ ఆలయం,గుజరాత్ రాష్ట్రంలో సోమనాథ్ జ్యోతిర్లింగం, నాగేశ్వర్ జ్యోతిర్లింగం, ప్రాచీన శ్రీ కృష్ణుని ద్వారక ఆలయం ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు తన కుటుంబ సభ్యులతో పాటు దర్శించారు. నిష్కళంక మహాదేవ్ ఆలయాన్ని దర్శించి సముద్రంలో వున్న శివలింగానికి అభిషేకం చేశారు. ఇటువంటి ప్రాచీన దేవాలయాలు దర్శించాలని ఆయన భక్తులను, పర్యాటకులను కోరుతున్నారు.

## మూల్పూరి చలివేంద్ర సేవలు ప్రశంసనీయం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ముల్పూరు సుధాకర్ ఆర్థిక తోడ్పాటుతో గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో జగం మిల్క్ పార్లర్ వద్ద చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కీ.శే. మూల్పూరి జగదీశ్వరరావు స్మారకార్థం కుమారుడు లయన్ మూల్పూరి సుధాకర్ గుడ్లవల్లేరు ప్రధాన సెంటరులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను చలివేంద్రంను ప్రతిసంవత్సరం నిర్వహిస్తూనేవున్నారు. ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ముందుగానే ప్రారంభించారు. ప్రధాన సెంటర్లో అనేక మంది బాటసారులకు, ప్రయాణికులకు దాహాన్ని తీర్చేందుకు ఎన్నో ఏళ్లుగా సుధాకర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, కోశాధికారి కళ్యాణపు నవాబు, జంగం మోహనరావు, చిట్టిబాబు, ఎన్.కృష్ణారావు, రిటైర్డ్ లెక్చరర్ నిమ్మగడ్డ కృష్ణారావు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా నిజాయితీ నిబద్ధతగల వ్యక్తి కెఎస్ లక్ష్మణరావును గెలిపించండి



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటర్లకు కరపత్రాలు పంచుతూ ఓటు వేయాలని కోరారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు శాసనమండల్లోకి వెళ్లిన తర్వాత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు, సామాజిక తరగతులు, ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీ అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది మొదలగు వారి సమస్యలను శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా అనేక సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేశారన్నారు. కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు కేఎస్ లక్ష్మణ్ రావు 23 నెంబర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోట రవికుమార్, దంతాల నరేంద్ర, వివి రాంప్రసాద్, జె వెంకటరావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, కోట కృష్ణ దంతాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు రుసుం వసూలు చేస్తే చర్యలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దీపం–2 పథకం ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లకు లబ్ధిదారుల నుండి అదనంగా నగదు వసూలు ఫిర్యాదులు రుజువైతే గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేయటం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. పార్వతి అన్నారు. దీపం–2 పథకం అమలు, ఐవీఆర్ ఎస్ సర్వే నివేదికలు, ప్రజల నుండి ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో పాటు గ్యాస్ కంపెనీ దారులు, ఎల్పిజి డీలర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో డి ఎస్ఓ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడి రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతున్న దీపం–2 పథకము ద్వారా అర్హులైన ప్రతి వినియోగదారునికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే జిల్లాలో 3.42 లక్షల గ్యాస్ వినియోగదారులకు ఉచితముగా అందచేయడం జరుగుతుందన్నారు. ఎల్పిజి డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిండర్లను సరఫరా చేసే సమయంలో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్, గ్యాస్ సిలిండర్లను తూకం వేసి లబ్దిదారుల ఇంటి వద్ద అందచేయాలని, ఎట్టి పరిస్థితులలోనూ గ్యాస్ వినియోగదారుల రశీదులో ముద్రించిన ధరకన్నా అదనపు సొమ్ము వసూలు చేయరాదని, అలా అదనపు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్, పంపిణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి గ్యాస్ పంపిణీ ఏజన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు. గ్యాస్ వినియోగదారులు, వారికిచ్చిన రశీదులో ముద్రించిన ధరకన్నా అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వినియోగదారుడు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహశీల్దార్/ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి ఫిర్యాదు చేయ వచ్చునని, లేదా టోల్ ఫ్రీ నెం. 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవలసినదిగా కోరడం జరిగిందన్నారు. వినియోగదారులకు, ఎల్పిజి సిలిండర్లను ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ చేయాలని, ఈ పథకములో ఎటువంటి అవక తవకలు జరిగినా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్, డెలివరీ బాయ్స్ ఇరువురు పైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి హెచ్చరించారు. సమావేశంలో తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాజేంద్ర ప్రసాద్, జిల్లాలోని వివిధ గ్యాస్ కంపెనీ దారులు ఎల్పీజీ డీలర్ల పాల్గొన్నారు.

# ఆలపాటికి మద్ధతుగా టీడీపీ నేతలు ఎన్నికల ప్రచారం



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత వై.సి.పి. ప్రభుత్వ అరాచక, రాక్షస, నియంతృత్వ, కక్షలు, వేధింపులు, విధ్వంసక పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుగెత్తారని... నేడు కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలల పాలనలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరిగాయనే ఆనందంతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గన్నవరం నియోజకవర్గ టి.డి.పి పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామంలో ఎన్.డి.ఏ కూటమి పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకోసం ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు టి.డి.పి నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి వెళ్ళి మోడల్ బ్యాలెట్లు పంపిణీ చేసి ఆయనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మల్లవల్లి నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రం మొత్తం మీద 93 శాతం స్ట్రైక్ రేట్ తో గెలిస్తే ఉమ్మడి కృష్ణాజిల్లాలో 100 శాతం స్ట్రైక్ రేట్తో విజయం సాధించటం జరిగిందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎం.ఎల్.సి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కూడా 100 శాతంతో గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు కూడా ఆయనకే ఏకపక్షంగా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఏ గ్రామం, ఏ వాడలో ఇంటింటికి వెళ్ళినా తెలుస్తోందన్నారు. శాసనమండలిలో విద్యావంతుడైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉంటే సభ సక్రమంగా నడుస్తుందని, గ్రాడ్యుయేట్లకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని గతంలో మంత్రిగా చేసిన అనుభవం ఆయనకు ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని వర్గాల గ్రాడ్యుయేట్లు ఆలపాటిని గెలిపించటం ద్వారా పెద్దల సభకు వన్నె తేవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా టి.డి.పి నాయకులు యనమదల వెంకయ్యారావు, క్లస్టర్ ఇన్చార్జి కలపాల కుమార్, స్థానిక టి.డి.పి నాయకులు అక్కినేని కృష్ణాజీ, మాజీ ఎం.పి.టి.సి సభ్యులు షేక్ జాన్ బాషా, నీటి సంఘం అద్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, షేక్ మీర్జావలి, మామిడి గోవింద్, సయ్యద్ ఖాలీషా తదితరులు పాల్గొన్నారు.



## ఆలపాటి రాజాకి తొలి ప్రాధాన్యత ఓటుతో అఖండ విజయం చేకూర్చండి

### మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సిహెచ్ ముత్యాలంపాడు గ్రామంలో సోమవారం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎన్డీయే కూటమి బలపరిచిన పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్కి పట్టభద్రులందరూ తొలి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని మండల, గ్రామ నాయకులు కోరారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, పజ్జూరు రవికుమార్, లంకా రామకృష్ణ వరప్రసాద్ లు, మాట్లాడుతూ27-02-2025న జరిగే పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకి మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంల లో గ్రామ పార్టీ అధ్యక్షుడు చల్లా సాంబశివరావు, సర్పంచ్ కాజా సంధ్యారాణి, లీలా శ్రీనివాస్, చల్లాప్రభాకర్ రావు, సరిపల్లి నాగమల్లేశ్వరరావు, ఏపూరి సురేష్, సరిపల్లి నాగమల్లేశ్వరరావు, సుబ్బారావు దాసరి హనుమంతరావు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి పెద్దల సభలో ఉంటే ఆ సభకు పెద్దరికం వస్తుంది



**గన్నవరం (ప్రసాదంపాడు), ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** ఈ నెల 27 న జరిగే ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్కు అత్యధిక మెజార్టీ తీసుకువచ్చే దిశగా కూటమి నేతలు, కార్యకర్తలు పని చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామంలోని వివేకానంద స్కూల్ ప్రాంగణంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలపాటి పెద్దల సభలో ఉంటే ఆ సభకు పెద్దరికం వస్తుందని యార్లగడ్డ చెప్పారు. ఆలపాటి కి అన్ని సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని, ఆయన ప్రజల్లో నుంచి వచ్చిన వ్యక్తి అని అన్నారు. బలమైన ప్రత్యర్థి లేరు కదా అని నిర్లక్ష్యం వద్దని ప్రచారం సమయం వరకు ఓటర్లను ఒకటికి రెండుసార్లు కలసి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని వారికీ పట్టభద్రుల ఓటు గురించి అవగాహనా ఉండాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గం నుండి ఎక్కువ ఓట్లు పోలె అయ్యేలా చూడాలని అలాగే ఎక్కువ మెజార్టీ ఈ నియోజకవర్గం నుండి వచ్చేలా చూడాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు అని వారు వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సహచర మంత్రిగా చేసిన అనుభవం ఆలపాటి ఉందని చంద్రబాబుతో ఉన్న చనువుతో పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించగలరని చెప్పారు. ముఖ్యంగా కూటమి నేతలు కలసి కట్టుగా పనిచేసి ఆలపాటిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పరిశీలకులు కోటా వీరబాబు, టీడీపీ గన్నవరం పరిశీలకులు హరిబాబు, గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, మండల అధ్యక్షులు గొడ్డలి చిన్నరామారావు, ఆళ్ల గోపాలకృష్ణ, గుజ్జర్లపూడి బాబురావు, బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ ఫణి కుమార్, సర్నాల బాలాజీ, పొదిలి లలిత, రమణ, నెక్కంటి శ్రీదేవి, మహేష్, పరుచూరి నరేష్, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి శారద




**పెడన,మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు గాలిలో కలిసిపోతాయి శంకుస్థాపనలు భూస్థాపితం అయిపోతాయి అన్న చందంగా ఈ కూటమి ప్రభుత్వం నాయకులు ప్రవర్తిస్తున్నారు తప్ప ప్రజా సమస్యలపై పోరాడింది లేదని ప్రజా సంక్షేమం కోసం చేసింది ఏమి లేదని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి తిరువీధుల శారద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఆదివారం సాయంత్రం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి ఇప్పుడు అధికారంలోకి వచ్చి సుమారు పది నెలలు అవుతున్న ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేకపోయారని చెబుతూ బూటకపు వాగ్దానాలతో మరల ఎమ్మెల్సీ ఎన్నికలలోకి బరిలోకి వస్తున్నారని ఇటువంటి వారికి పట్టబద్రులు సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా కృష్ణ, గుంటూరు జిల్లాల నుండి పోటీ చేస్తున్న తనకు అఖండ విజయాన్ని చేకూరుస్తే పట్టభద్రుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాలంటీర్ల పరిస్థితి నేడు అగమ్య గోచారంగా ఉందని గత ప్రభుత్వ హయాంలో వాలంటీర్లు పెట్టారు. నేడు ఈ కూటమి ప్రభుత్వం తొలగించడంతో లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన పట్టభద్రులకు ఒరిగేది ఏమీ లేదని ఎన్నికల హామీలను గాలికి వదిలేసి నేడు కూటమి ప్రభుత్వ నాయకులు తమ అభ్యర్థికి పైపు ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా పట్టబద్రులు తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఆలపాటికి స్వర్ణాంధ్ర టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గుంటూరు కృష్ణ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్ధిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు స్వర్ణాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సాలార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మిర్జా రియాజ్ హుస్సేన్ ప్రకటించినరు ఆలపాటి రాజేంద్రప్రసాద్ వారిని కలిసి ఎన్నికలలో మద్దతు ఇవ్వటంతో పాటు మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సాలార్ తెలిపారు.

## ఆలపాటి గెలుపు కోసం కూటమి నాయకుల ప్రచారం



**పామర్రు ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులు ఘన విజయం చేకూర్చాలని పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ ప్రచారం నిర్వహించారు. పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి గ్రామంలో కూటమి పార్టీ శ్రేణులతో కలిసి ప్రచార నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ ఎన్నికల్లో ఆలపాటి రాజా గెలుపు మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, ఉండ్రపూడి గ్రామ టీడీపీ అధ్యక్షులు మట్టా వెంకయ్య, ఉండ్రపూడి సర్పంచ్ తోట రాంబాబు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం..

### మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు



**నందిగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందిగామ పట్టణంలో పలు ప్రాంతాలలో గ్రాడ్యుయేట్స్ను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి ఓటును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అభ్యర్థించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి వేసి అఖండ మెజారిటీతో గెలిపించగలరని ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏచూరి రాము, కొప్పకుల (ఏ వన్) శ్రీనివాసరావు, బద్దుల శంకర్, దారెల్లి బుజ్జి, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలన



**నందిగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరు గాంచిన నందిగామ మండలం దామలూరు కూడలి సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద నాలుగు రోజులు పాటు జరిగే మహాశివరాత్రి తిరణాల మహోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంగులో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తిరణాలు విజయవంతం చేయాలనిఏసీబీ బాలగంగాధర్ తిలక్ సోమవారం ఆలయ అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులతో ఆలయం వద్ద సమావేశంలోమాట్లాడారు.. ఆలయం వద్ద క్యూలైన్లు, వాహనాల పార్కింగ్, భక్తులు పుణ్య స్థానాల ఆచరించేందుకు జల్లు స్థానాలు దొడ్డి స్థానాలు వైరా సంగం వద్ద ఏర్పాట్ల ను పరిశీలించారు, మద్యం మాంసం విక్రయాలు జరక్కుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు తోపాటు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. ఆయనతోపాటు సిఐ లచ్చురాయుడు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు ఆలయ ఓ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'రాష్ట్ర స్థాయి పారా ఫెన్సింగ్‌లో స్ఫూర్తికి పసిడి పతకం



**గన్నవరం, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి పారా ఫెన్సింగ్ (దివ్యాంగుల కత్తి సాము) లో స్ఫూర్తి పసిడి పతకం కైవసం చేసుకుందని ఫెన్సింగ్ శిక్షకులు, గన్నవరం వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు పత్రికలకు తెలిపారు. గన్న వరం హైస్కూల్ ప్లస్‌లో ప్రథమ సంవత్సరం ఇంటర్ చదువుతున్న ఆమె ఆదివారం నంద్యాల క్రీడాప్రాధి కార సంస్థలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు హాజరై క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో ఫోయిల్ క్రీడాశంలో పసిడి పతకం ఛేజిక్కించు కున్నట్లు నాగరాజు తెలిపారు. చెన్నై లో త్వరలో జరుగబోయే జాతీయస్థాయి పోటీలకు స్ఫూర్తి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. స్ఫూర్తి బంగారు పతకం సాధించి, జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనందుకు స్ఫూర్తిని ఆమెకు అతి తక్కువ సమయం లోనే శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య సహాయకులు నాగరాజును హై స్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ జి.వి రవి బాబు, కళాశాల, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యయేతర సిబ్బంది అభినందించారు. స్ఫూర్తి భవిష్యత్ క్రీడా రంగంలో మరింత రాణించాలని వారు ఆశీర్వదించారు.కాగా గన్నవ రం బాలుర ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న కొండలరావు (గణిత ఉపాధ్యాయులు) కుమార్తె స్ఫూర్తి కావడం విశేషం.

## ఘనంగా కిసాన్ సమ్మన్ 6వ విడత వార్షికోత్సవం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో సోమవారం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. సుధారాణి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి 6వ వార్షికోత్సవం సందర్భంగా పీ. ఏం. కిసాన్ సమ్మాన్ నిధి పథకం 19వ విడత నిధులు రైతులకు విద్యార్థులకు చూపించారు. భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం తరుపున కొంతమంది అభ్యుదయ రైతులను పిలిపించి వారుకి కెవికెతో అనుబంధం వారి యొక్క అనుభవాలు విద్యార్థినిలు రైతులతో పంచుకునే అవకాశం కలిగించడం జరిగింది. కెవికె అభ్యుదయ రైతులైన వేమూరి రత్నగిరి రావు మండవ కోటేశ్వరరావు, మండవ రత్నగిరిరావు, సింహాద్రి శ్రీమన్నారాయణ, అల్లూరి సీతారామరాజులను సన్మాన కార్యక్రమం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా డి. సుధారాణి జరిపించారు. పిఎం కిసాన్ యొక్క ముఖ్య ఉద్దేశం వాటి లబ్ధిదారులు పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ ఎట్లా చేసుకోవాలనే అనేది డా నవీన్ రైతులకు వివరించారు. శాస్త్రవేత్తలు డా. మంజువాణి, డా. రేవతి, డా. యశ్వంత్ కుమార్, డా. వెంకటలక్ష్మి డా. కృష్ణవేణి రైతులు, వ్యవసాయ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మిద్దెపై తోటను పెంచుతున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయిని



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం గాంధీ నగర్‌లో హైని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి పదవి విరమణ చేసిన ముంతాజ్ బేగం తన ఇంటి మిద్దెపై రకరకాల పూలు, పండ్లు, కాయగూరల చెట్లను సేంద్రీయ పద్ధతులతో ఎంతో శ్రద్ధగా పెంచుతున్నానని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీను సందర్శించమని కోరి ఆహ్వానించారు. ఆయన అం దుకు అనుమతించి మేడం ఇంటికి వెళ్లారు చిన్న ఇంటిలో ఇన్ని మొక్కలు ఎలా సాధ్యమైనవిని



వీటికి ఎరువులు ఏమి చేస్తున్నారు అని అడిగారు కంపో స్ట్, లిక్విడ్స్, మొదలగు సహజమైన ఉల్లిపాయల తొక్కలు, ఆకులు, మట్టిలో కుళ్ళనించి తదుపరి మొక్కలకు వేస్తానని తెలియజేశారు. మామిడి, జామ, అనేక రకాల కూరగాయలు, రకరకాల పూల మొక్కలు, పెంచుతున్నారని మెచ్చుకున్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు కూడా సందర్శించారు. పలువురకు ఆదర్శంగా నిలిచారు. ప్రతి ఒక్కరూ కొంతసేపు శారీరక శ్రమ చేసి ఈ విధంగా మిద్దెపై తోటను పెంచినట్లయితే తమ ఇంటిలోని వారి పిల్లలకు ఆరోగ్యకరమైన పళ్ళు కాయలు అందించవచ్చునని అన్నారు. సహ జంగా సైన్స్ టీచర్ అయిన ఆమె మొక్కల పట్ల శ్రద్ధతో ఈ తోట తయారు చేశానని ఆమె అన్నారు. ఈ మిద్దె తోట రంగురంగుల పు ష్పాలతో చుట్టు పక్కలున్న మొక్కల సముదాయాన్ని చూసి తనను ఆదర్శంగా తీసుకుంటారని కోరారు. ఈ సందర్భంగా ఆమె అతిథులను సత్కరించారు.

# మొక్కలు నాటిన పూర్వ విద్యార్థి జాస్తి కుటుంబరావు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థి, ఆర్థిక శాస్త్రం విశ్రాంత అధ్యాపకులు జాస్తి కుటుంబరావు స్థానిక హైస్కూల్లో క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులకు గాను రూ. 10,000 చెక్కును హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీరంగవల్లికి సోమవారం అందజేశారు. జాస్తి కుటుంబరావు 1953లో పదో తరగతి ఘంటసాల జడ్పీ పాఠశాలలో చదివారు. అనంతరం మచిలీపట్నం హిందూ కళాశాలలో ఎస్ఎస్ఎల్సి విద్యనభ్యసించి న తర్వాత పిఈటి శిక్షణ పొందారు. కొద్దికాలం వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులను నిర్వహిస్తూనే బి ఏ, ఎం ఏ, బి ఈ డి, కోర్సులను ప్రైవేటుగా విద్యనభ్యసించి పూర్తి చేశారు. వ్యాయామ ఉపాధ్యాయునిగా రాజీనామా చేసిన అనంతరం ఎకనామిక్స్ లెక్చరర్ గా పలు ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి మొవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిటైర్ అయ్యారు. ఘంటసాల పాలెం కు చెందిన జాస్తి కుటుంబరావు ఉద్యోగ విరమణ అనంతరం విజయవాడ ప్రసాదంపాడులో నివసిస్తున్నారు. 90 ఏళ్ల జాస్తి కుటుంబరావు క్రీడలపై మక్కువతో పూర్వ విద్యార్థిగా ఘంటసాల జడ్పి హై స్కూల్ ప్లస్ కు కుటుంబ సభ్యులతో విచ్చేసి విద్యార్థుల క్రీడలకు ప్రథమ ప్రోత్సాహక బహుమతికి గాను రూ. 10 వేలు చెక్కును ప్రధానో పాధ్యాయురాలు ఎం శ్రీరంగవల్లి కి అందజేశారు. జాస్తి కుటుంబరావు క్రీడలపై మక్కువతో 90 ఏళ్ల వయసులో విజయవాడ ప్రసాదంపాడు నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ఘంటసాల జడ్పీ పాఠశాల ప్లస్ కు విచ్చేసి రూ. 10వేలు చెక్కును అందజేశారు. పదివేల నగదుకు బ్యాంకులో ప్రతి ఏట వచ్చే వడ్డీని క్రీడల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు అందజేస్తారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా విద్యార్థులతో పలు సామాజిక సేవ కార్యక్రమాలను జాస్తి కుటుంబరావు నిర్వహింప చేశారు పర్యావరణ పరిరక్షణకు పలు ప్రాంతాలలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి వేలాది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జాస్తి కుటుంబరావు కుమారుడు జగదీష్ చంద్రమోహన్, ఆయన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చీఫ్ ఇంజనీర్ నాగరాజుకు ఘన సన్మానం ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**జి.కొండూరు మేజర్ న్యూస్:** డాక్టర్.ఎన్టీటిపిఎస్ ఒకే రోజు అత్యధిక విద్యుత్ ఉత్పాదన చేయుటలో ఆల్ టైం హై రికార్డ్ సాధించిన సందర్భంగా చీఫ్ ఇంజనీర్ (ఓ&ఎమ్) టీ. నాగరాజును,ఏపీఎస్ఈబి ఎస్సి అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ ఎన్టీటీపీఎస్ బ్రాంచ్ ఘనంగా సత్కరించింది. అసోసియేషన్ జెన్కో సెక్రటరీ ఎం.అమర్నాథ్ ఆధ్వర్యంలోని కార్యవర్గం, స్థానిక పరిపాలన భవనం, చీఫ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ నాగరాజును పూలమాలవేసి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ జెన్కో సెక్రటరీ అమర్నాథ్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీటీపీఎస్-చీఫ్ ఇంజనీర్(ఓ&ఎమ్) టి నాగరాజు,వారి హయాంలో విద్యుత్ ఉత్పాదనలో రికార్డుల మీద రికార్డులు సాధిస్తూ ఇప్పటివరకు ఉన్న 51.63 మిలియన్ యూనిట్ల అత్యధిక రికార్డును అధిగమించి గత శనివారం 52.73 మిలియన్ యూనిట్లు సాధించి ఆల్ టైం రికార్డు నమోదు చేయడం ఎంతో గర్వకారణమని అన్నారు. చీఫ్ ఇంజనీర్ టి.నాగరాజు వారి, చొరవ నిబద్ధత, పట్టుదల, వారిచ్చిన భరోసాతో ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, ఇంజనీర్లు ఎంతో కష్టపడి శ్రమిస్తూ సంస్థ కోసం ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. చీఫ్ ఇంజనీర్ ను అభినందిస్తూ, వారి నేతృత్వంలో డాక్టర్ ఎన్టీటీపీఎస్ భవిష్యత్తులో రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేసి మరిన్ని అవార్డులు, అవార్డులు, సాధించి ఎన్నో కీర్తి శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్



నాగరాజు మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీఎస్ఈబి ఎస్సి అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్ ఎన్టీటీపీఎస్ బ్రాంచ్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఘనత సాధించడంలో ప్రతి ఒక్క ఇంజనీర్,ఉద్యోగి, కార్మికుడి పాత్ర ఉందని, భవిష్యత్తులో అందరూ కష్టపడి సంస్థకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జెన్కో సెక్రెటరీ ఎం అమర్నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యప్రసాద్, పాపారావు, డిఈ విజయ్ కుమార్, ఏడిఈ రవికుమార్, బ్రాంచ్ కోశాధికారి టి.మణి బాబు, కుమార్ స్వామి, మహిళా ప్రణతినిధులు లత, లావణ్య, ప్రచార కార్యదర్శి కొత్తపల్లి వెంకట రమణ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడ్లవల్లేరులో ఎస్‌డబ్ల్యు పీసీ షెడ్ల నిర్వహణపై శిక్షణ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీలో ఎస్ డబ్లు పి సి షెడ్ల నిర్వహణపై మూడు మండలాల అధికారులు, సిబ్బందికి నేడు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపి డిఓ విజయసారధి తెలిపారు. గుడ్లవల్లేరు, గుడివాడ, నందివాడ మండలాల్లోని ఇఓపిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, శానిటేషన్ సిబ్బంది, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, హరిత రాయబారులకు గుడ్లవల్లేరు పంచాయతీ, ఎస్ డబ్లు పిసి షెడ్డు వద్ద శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. ఎస్ డబ్లు పిసి షెడ్ల సమర్థవంతంగా నిర్వహణ చేయడం, తడి, పొడి, హానికర చెత్తలను సేకరించడం, వేరుపరచడం తద్వారా చెత్త నుండి సంపద సృష్టించడం లపై జిల్లా, డివిజనల్ పంచాయతీ అధికారులు పాల్గొని పంచాయతీ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. శిక్షణ కొరకు పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు చేస్తున్న ఏర్పాట్లను ఎంపిడిఓ సారధి పరిశీలించారు.

### గుడ్లవల్లేరులో బెడ్లపై వానపాములు

గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డులో ఏర్పాటుచేసిన బెడ్లపై వానపాములను వదిలారు. ఎంపిడిఓ విజయసారధి సమక్షంలో షెడ్ల నిర్వహణా సిబ్బంది వర్మీ కంపోస్టు తయారీ నిమిత్తం వానపాములను బెడ్లపై విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ షెడ్డు నిర్వహణ, బెడ్లు నిర్మించడం, వానపాములు విడిచే ప్రక్రియల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహా రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేంద్ర సిబ్బంది శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఆర్ కళాశాల ఎం.బి.ఎ. విద్యార్థులు పారిశ్రామిక సందర్శన

**గుడివాడ, మేజర్ న్యూస్:** వివిధ పరిశ్రమలను సందర్శించడం వలన ఎం.బి.ఎ. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ వస్తుందని ఎ.ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ అన్నారు. విద్యార్థులు గుంటూరు జిల్లా డోకిపర్రులోని జోసిల్ లిమిటెడ్ ను విద్యార్థులు సోమవారం సందర్శించారు. ఈ సందర్బముగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో ప్రత్యక్ష జ్ఞానం సంపాదించడం వలన విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంపోదించుకుంటారన్నారు. జోసిల్ లిమిటెడ్ మేనేజర్ బెనర్జీ మాట్లాడుతూ సబ్బుల తయారీ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. జోసిల్ లిమిటెడ్ లో విద్యుత్తు తయారీ, దానిద్వారా వచ్చిన వ్యర్థాలతో ఇటుకలు తయారు చేయడం ప్రత్యక్షంగా చూపించారు. సబ్బులు తయారి, ప్యాకేజింగ్, అమ్మకాలు గురించి పూర్తి అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం, ఎం.భరత్ కుమార్ లు విద్యార్థులను పర్యవేక్షించారు.

# ప్లాస్టిక్ నిర్మూలిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ ని నివారించి మానవాళి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ పొందాలంటూ నినాదాలు చేస్తూ ప్లాస్టిక్‌పై అవగాహన కలిగిస్తూ అవనిగడ్డ గ్రామంలోని టీ స్టాల్ కి గాజు గ్లాసులు పంపిణీ చేశారు. చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమని ప్లాస్టిక్ నుండి వచ్చే వ్యాధుల గురించి వివరిస్తూ గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించి ప్లే కార్డులు చేత భూని అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి అనిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వస్తువులు వాడకంతో క్యాన్సర్ చర్మవ్యాధులు వినికిడి సమస్య దృష్టి లోపాలతో నేడు ప్రజలు ఎంతోమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు ఇది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లు టీ స్టాల్ వద్ద వాడుతున్న డిస్పోజల్ గ్లాసులను ప్రతి ఒక్కరు వాడకం విరమించుకోవాలి అన్నారు ఈ ప్లాస్టిక్ పాలిథిన్ కవర్ల వ్యర్థాలు వల్ల ప్రతి సంవత్సరం లక్ష సముద్రపు జీవరాసులు ముత్య వాత వాతపడుతున్నాయి అన్నారు చైల్డ్హుడ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలిథిన్ కవర్లు ఇదేవిధంగా వాడితే 2050 నాటికి మంచినీళ్లు కూడా దొరకవని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఐదువేల కోట్లు ప్లాస్టిక్ కవర్లు వినియోగం జరుగుతుందని ఒక్కొక్క వ్యక్తి సంవత్సరానికి 83 ప్లాస్టిక్ కవర్లు వినియోగం చేస్తున్నారన్నారు వీటివల్ల పీల్చే గాలి తాగే నీరు తినే పదార్థం కలుషితం అవుతున్నాయని వీటి వల్ల వచ్చే ముప్పు గురించి వివరించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లకు స్వచ్ఛందంగా స్వస్తి పలకాలని సూచించారు ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో ప్లాస్టిక్ నివారిద్దాం పాలిథిన్ కవర్లతో పొంచి ఉన్న ముప్పు గురించి ముద్రించిన కరపత్రంలు పంపిణీ చేసి వాల్ పోస్టర్ను గోడలపై అంటించి అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో దీవి లీలాకృష్ణ, బచ్చు మధుసూదన్ రావు స్టార్ రావు, అన్నపరెడ్డి కృష్ణ, మోపిదేవి శ్రీనివాసరావు, బండే శ్రీనివాసరావు కమ్మిలి ప్రసాదు చింతలపూడి శేఖర్, రేపల్లె అర్జున్ రావు చైల్డ్హుడ్ గ్రూపు సభ్యులు తోపాటు పలువురు పాల్గొన్నారు.



## సాగునీరు అందించాలని రైతుల వినతి

**నందిగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** డివిఆర్ బ్రాంచ్ కెనాల్ పరిదిలోని రైతులు తమ పంట పొలాలకు సరిపడ నీరు అందకపోవడంతో రైతులు అందరూ కలిసి బందిపాలెం రెగ్యులేటర్ దగ్గర ఆందోళన విషయం తెలుసుకున్న నందిగామ డిసి ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, డి ఈ సుబ్బారావు అక్కడకి చేరుకుని చెర్వు కొమ్ముపాలెం బండిపాలెం నవాబుపేట హనుమంతుపాలెం రైతులతో చర్చించి జగ్గయ్యపేట రాంబాబు నందిగామ డి ఇ సుబ్బారావు, నవాబుపేట ప్రెసిడెంట్ రవికుమార్, చందాపురం,ప్రెసిడెంట్ మన్నెం శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్, ఏఈ లుతో డిసి ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ సమీక్షించి, మాట్లాడి రైతులను అధికారులను బెట్టుకుని బోనకల్ బ్రాంచ్ కెనాల్ దగ్గర తెలంగాణ చీఫ్ ఇంజనీర్ రమేష్ ని కలిసి డీవీఆర్ బ్రాంచైనాల్ కు వారం రోజుల పాటు 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయవలసిందిగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసి ఛైర్మన్ చంద్రశేఖర్ డి ఈ, ఈ, ఏఈ,డబ్ల్యూ ఏ ప్రెసిడెంట్ల చెర్వుకొమ్ము పాలెం, బండిపాలెం, హనుమంతు పాలెం, నవాబుపేట రైతులు పాల్గొన్నారు.

# గుడివాడ ప్రాంత ప్రజల పోస్ట్ కార్డు ఉద్యమ ఫలితం



### గుడివాడ-కంకిపాడు రోడ్డు పనులపై కదలిక

### ఇది ముమ్మాటికీ ప్రజల విజయమే

### భవిష్యత్ భద్రతా దళం మురళీకృష్ణ

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ప్రాంత ప్రజల పోస్ట్ కార్డు ఉద్యమ ఫలితంగా గుడివాడ– కంకిపాడు రోడ్డు పనులపై కదలిక వచ్చిందని భవిష్యత్ భద్రతా దళం వ్యవస్థాపకులు వై వీ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ రోడ్డు అభివృద్ధిపై గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన హైకోర్టులో పిల్ వేశారు. ఆ తర్వాత తూతూ మంత్రంగా పనులు చేపట్టి నిలిపేశారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వంలోనూ అభివృద్ధి ఊసే మరిచిపోయారు. కోర్టులో కూడా చాన్నాళ్లుగా విచారణ నిలిచిపోయింది. దీంతో ఉన్నత అధికారులకు పలుమార్లు భవిష్యత్ భద్రతా దళం సభ్యులు విన్నపాలు చేసినా పట్టించుకోపోవడంతో కోర్టులో విచారణ శరణ్యమని భావించి కోర్టు విచారణ కోరు తూ గత 15రోజులుగా పోస్టు కార్డు ఉద్యమం చేపట్టి వినతు లను కోర్టు జడ్జికి సమర్పించ దంతో కోర్టు వివరాలను కోరింది. ప్రభుత్వ ఆదేశాలతో కాంట్రాక్టర్ పనులు మొదలెట్టినట్టు వై వీ మురళీకృష్ణ తెలిపారు. రోడ్డు పనులను ఫోటోలు, వీడియోలు తీసి ఇది ప్రజల విజయంగా పేర్కొంటూ షేర్ చేసారు.





# మహిమాన్వితుడు బాల కోటేశ్వర స్వామి





**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** మహిమాన్విత పుణ్యక్షేత్రంగా విరాజల్లుతున్న ఎడ్లంక బాల కోటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం చేస్తున్నారు. కృష్ణ నది దర్భంలో కొలువై ఉన బాలకోటేశ్వర స్వామి ఆలయ చరిత్ర చాలా ప్రాచీనమైనదని గ్రామస్తులు తెలిపారు సుమారు 150 సంవత్సరాల క్రితం పాత ఎడ్లంక గ్రామానికి ఎగువ ప్రాంతంలోని ఒక పెంకుటింట్లో పూజింపబడుతున్న లింగం ఒకటి కృష్ణానది వరదలకు కొట్టుకు వచ్చి ఎడ్లంక గ్రామ సమీపాన రేవులో కొపనాతి ఇంటి పేరు గల మత్స్య కారుల వలలో పడటం జరిగిందని, ఆ మత్స్య కారులు ఆ లింగాన్ని తిరిగి నదిలో వదలగా, అదే వ్యక్తి మరోసారి వల విసరగా రెండవసారి కూడా ఆ లింగం అతను వలలోకే రావడం జరిగిందని ఆ మత్స్యకారులు రెండవసారి కూడా ఆ లింగాన్ని రేవులోకి విసిరి వేయడం జరిగిందని అలా మూడోసారి కూడా అదే వ్యక్తి వల్లలోకి ఆ లింగం వచ్చి బంగారు చాయలో మెరుస్తూ దర్శనమిచ్చిందని అంతటితో మహిమగల లింగం అని గుర్తించిన ఆ మత్స్యకారుడు ఆ ప్రాంతంలోనే నది ఒడ్డున లింగాన్ని పెట్టడం జరిగిందని ఆ రోజు నుండి మూడు రోజుల పాటు గ్రామంలో పెద్ద సంఖ్యలో ఉండే బసవన్నలు ఆవులు గేదెలు అనేక పశువులు మేత తినకుండా నీరు తాగకుండా పాలు సైతం ఇవ్వకుండా నీరసించిపోవడం జరిగిందని ఈ పరిణామంతో గ్రామస్తులంతా దిక్కు తోచక ఎందువల్ల ఇలా జరుగుతుందా అని చర్చించుకోవడంతో ఆనాటి గ్రామ పెద్ద మైనేని బాపయ్య అనే ఎడ్లంక మునసబు తండ్రి ఈ విషయాన్ని తెలుసుకుని తాత్కాలికంగా ఒక తాటాకు పందిరి వేసి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించడంతో పశువులు యధావిధిగా నీరు తాగడం మేత తినడం హుషారుగా రంకెలు వేయడం జరిగిందని గ్రామ పెద్దలు చెబుతూ ఉంటారు. అంతటితో ఆనాటినుండి గ్రామంలో ప్రతి ఏటా మహాశివరాత్రి పండుగ నిర్వహిస్తూ దేవాలయాన్ని నిర్మించడం జరిగింది. ఈ దేవాలయానికి పరిసర గ్రామాల నుండి పశువులను అందంగా అలంకరించి, దారీ తెన్ను లేని ఆ రోజులలో నదిలో దాటుకుంటూ ఆలయానికి చేరుకుని స్వామివారికి మొక్కులు తీర్చుకునేవారని,అదే ఆనవాయితీతో నేటికీ ప్రతి ఏటా ఎడ్ల జతలు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయడం, ప్రభలు కట్టి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా కొనసాగుతుందని గ్రామస్తులు వివరించారు.

## సనాతన ధర్మ రక్షణ ధ్యేయంగా ముందెకెళ్లాలి



### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### మహాభక్తి ఛానల్ లోగోను ఆవిష్కరించిన పవన్

**విజయవాడ మేజర్ న్యూస్ :** సనాతన ధర్మ పరిరక్షణే తన ధ్యేయమంటున్నారు పవన్ కళ్యాణ్.... ఓట్ల కోసం రాజీ పడనని ధర్మాన్ని కాపాడడమే తన లక్ష్యమంటున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్...పరమాత్మను కాపాడుకోలేని రాజకీయాలు, పదవులు నిష్ప్రయోజనమన్నారు పవన్... మహాశివ రాత్రి మహా పర్వదినాన... మహా కుంభమేళా ముగింపునాడు జరుగుతోన్న మహా జగరణ శివోహం కార్యక్రమాన్ని పవన్ అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మం గొప్పతతాన్ని ప్రసార మాధ్యమాలు పెద్దగా ప్రచారం చెయ్యడం లేదని, సనాతన ధర్మ పరిరక్షణను ప్రసారం చేసే ఓ గొంతు ఉండాలని ఆకాంక్షించారు. ఆ గొంతుగా మహాభక్తి ముందుకొస్తుందన్న పవన్ మన చరిత్రను కొంత మంది మేధావులు వక్రీకరించారని, అసల్సైన చరిత్ర గొప్పదనాన్ని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మనం చదువుకునే చరిత్ర ఓటమిల గురించే చెబుతుందని, కానీ సనాతన ధర్మాన్ని పాటించిన పాలకులు సాధించిన అపూర్వ విజయాలను మరించిందన్న పవన్ మరుగున పడ్డ మన ఘన చరిత్రను తెలిపేలా మహాభక్తి కార్యక్రమాలుండాలని అన్నారు. ఈ సందర్భంగా మహా భక్తి ఛానల్ ప్రారంభిస్తున్న మహావంశీ ఇప్పటికే మహాన్యూస్, మహామ్యాక్స్‌లతో అప్రతిహతంగా సాగుతున్న మహా గ్రూప్ ఛానళ్ల అధినేత వంశీ మహాభక్తితో సనాతన ధర్మ రక్షణ ధ్యేయంగా ముందెకెళ్లాలని పవన్ ఆకాంక్షించారు. భగవంతుడు ఆదేశించారు... నేను భక్తి ఛానల్‌ను ప్రారంభిస్తుట్లు సమజాంలో ఆధ్యాత్మికత, మన సంస్కృతిపట్ల గౌరవాన్ని పెంచే దిశగా ఛానల్‌ను తీసుకెళ్లనున్నట్లు మహా న్యూస్, మహాభక్తి, మహా మ్యాక్స్ ఛానళ్ల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మారెళ్ల వంశీకృష్ణ తెలిపారు. అనంతరం మహాభక్తి ఛానల్ లోగోను పవన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## కె ఎస్ లక్ష్మణరావుని గెలిపించండి : గౌతం




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి లోని కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యా వంతుడు, శాసన మండలిలో సమస్యల పట్ల సమర్థవంతంగా తన గళాన్ని వినిపించగలి గిన సమర్థుడు, నిగర్వి కె ఎస్ లక్ష్మణరావు కి పార్టీలకతీతంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైసీపీ అభిమాని బడే గౌతం విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో అవనిగడ్డ నియోజకవర్గం లోని విజ్ఞత కలిగిన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకొని కె ఎస్ లక్ష్మణ్ రావు ను అఖండ మెజారిటీతో గెలిపించాలని గౌతమ్ కోరారు.

## దేవస్థానం అభివృద్ధికి పనులకు రూ.5 వేల విరాళం



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు అట్లూరి రాజశేఖర్, అట్లూరి చైతన్య దంపతులు 5000 రూపాయలు విరాళం అందజేసినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి పనులకు నిధుల సేకరణలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న పరుచూరి ధన కోటేశ్వరరావు, పరుచూరి ప్రసాద్‌లకు ఆమె అభినందనలు తెలియజేశారు.

## స్మశానవాటిక అభివృద్ధికి రూ.52 వేల విరాళం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి ఉప్పల బజారు వారు రూ.52 వేలు విరాళంగా అందచేశారు. స్వచ్ఛ చల్లపల్లి, మన కోసం మనం ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక అభివృద్ధి జరుగుతుండగా, తమవంతు సామాజిక బాధ్యతగా ఉప్పల బజారు వారి ప్రాతినిధ్యంగా విరాళాన్ని స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డిఆర్కే.ప్రసాద్కు అందచేశారు. విశ్రాంత ఏఈ వేముల శేషగిరిరావు, విశ్రాంత ఫోర్మెన్ ఉప్పల సాంబశివరావు, పోలీస్ కానిస్టేబుల్ ఉప్పల కోటేశ్వరరావులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# అభివృద్ధికి తోడ్పాటుగా ఆలపాటిని గెలిపించండి

## ఎయిడెడ్ విద్యాసంస్థలను జగన్ నిర్వీర్యం చేశారు : ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ గద్దె అనురాధ ప్రచారం





**విజయవాడ, మేజర్ న్యూస్ :** విద్యారంగంతోపాటు ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఉపాధ్యాయ లోకమంతా ఆదరించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం మేరీస్ స్టెల్లా కాలేజీలో ఉపాధ్యాయులని కలిసి కరపత్రాలు పంపిణి చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, విద్యకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేసేందుకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. గత పాలకుల తప్పుడు నిర్ణయాల వల్ల ఎయిడెడ్ విద్యాసంస్థల కొన్ని మూసివేయబడ్డాయన్నారు. ఆర్.సి.ఎం స్కూల్స్ ను సైతం ఇబ్బందులకి గురిచేసారు అన్నారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ముఖ్యంగా ఉపాధ్యాయులు గత ప్రభుత్వ హయాంలో పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావన్నారు. ఉద్యోగులపట్ల ఎంతో గౌరవం కలిగిన సీఎం చంద్రబాబు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అనేక సంస్థలు ఏర్పాటు చేస్తున్నారని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉ ద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరపున పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ న్యాయవాది, విద్యావంతుడు, అనుభవశాలి కాబట్టి సమస్యలను త్వరితగతిన అవగాహన చేసుకోగలరని అందువల్ల ఆయన్ను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలను పరిస్కారం కోసం కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్టెల్లా కాలేజీ ప్రిన్సిపాల్ డా.జసింత క్వార్డస్, పేరెపి ఈశ్వర్, పి. రత్నశ్రీ తదితరులు ఉన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని కలిసిన ఆర్.పి.ఐ(ఏ)నాయకులు





**విజయవాడ మేజర్ న్యూస్ :** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ని ఆయన (గుంటూరు)స్వగృహంలో ఆర్.పి.ఐ(.ఏ) నాయకులు జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామిశెట్టి రమేష్,కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ. మాజీ మంత్రి, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల అభ్యర్థి ఆలపాటిని అత్యధిక ఓట్ల మెజార్టీతో మండలికే పంపడం ద్వారా పట్టబద్రులు సమస్యల పరిష్కారం కావడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని, కేంద్ర మంత్రి రామదాసు అత్వాలే ఆదేశానుసారంఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమపార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ జనరల్ సెక్రెటరీ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీ జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుల అత్యధిక ఓట్ల మెజారిటీతో మండల కి పంపిస్తామని ఆయన అన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న భాగస్వామ్యమైన మా పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతు ప్రకటించడం ద్వారా పట్టబద్రుల సమస్యలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూడా జరుగుతుందని ఆయనఅన్నారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఓటు వేస్తే చంద్రబాబు నాయుడుకి, అటు మోడీకి ఓటు వేసినట్లేనని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మక్కా జయరాజు, ఫణీంద్ర, మిర్యాల వెంకట రామయ్య, బెజవాడ సాంబయ్య, రాము, సాంబశివరావు, పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ ఎక్సైజ్‌కు గొప్ప పరిపాలన ప్రాముఖ్యత

## సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** 80 ఏళ్ల క్రితమే అమలులోకి వచ్చిన సెంట్రల్ ఎక్సైజ్ చట్టానికి అపారమైన చారిత్రక, గొప్ప పరిపాలన ప్రాముఖ్యత ఉందని సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. లబ్బీపేటలోని జి. ఎస్.టి అమరావతి డివిజన్ కార్యాలయంలో సోమవారం 'సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం' జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. 1944, ఫిబ్రవరి 24 న సెంట్రల్ ఎక్సైజ్, సాల్ట్ చట్టం ఆమోదించబడి, అదే రోజు నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. పదకొండు చట్టాల కలయికగా పిలవబడిన సెంట్రల్ ఎక్సైజ్ చట్టం 1966 లో 'సెంట్రల్ ఎక్సైజ్ యాక్ట్ 1944'గా పేరు మార్చుకుందన్నారు. దేశంలోని వస్తువుల ఉత్పత్తి, వినియోగాన్ని నియంత్రించడంలో సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కీలకపాత్ర పోషించిందన్నారు. పన్నులు చెల్లించడం, చట్టాలను పాటించడం, వాటి విలువల గురించి అవగాహన కల్పించడమే సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ దినోత్సవం భారతదేశం సాధించిన ఆర్థిక మైలు రాళ్ళను, ఆర్థికాభివృద్ధిలో ఎక్సైజ్ సుంకాల పాత్రను గుర్తుచేస్తుందన్నారు. దేశపురోభివృద్ధికి ఎక్సైజ్ శాఖ చేసిన కృషి మరువలేనిదన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఎక్సైజ్ ఆదాయానికి ఎంతో ప్రాముఖ్యత వుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అన్నీ జిల్లాలను కలుపుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో తొలిసారిగా 1971 లో సెంట్రల్ ఎక్సైజ్ కమిషనరేట్ ను గుంటూరులో ఏర్పాటు చేసిందన్నారు. అప్పట్లో పొగాకు పంట గుంటూరు జిల్లాలో ఎక్కువగా పండటం, పొగాకు పై ఎక్సైజ్ డ్యూటీ వున్నందున గుంటూరుకు ప్రాముఖ్యత పెరిగి, గుంటూరు కేంద్రంగా సెంట్రల్ ఎక్సైజ్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయం వెలిసిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జనవరి నెల వరకు గుంటూరు సి.జి.ఎస్.టి (ఐదు జిల్లాల పరిధి) కమిషనరేట్ 100 కోట్ల లక్ష్యం లో 110.49 కోట్లను సాధించిందని కమిషనర్ వెల్లడించారు. గత ఆర్థిక ఏడాదితో పోలిస్తే, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ వసూళ్లలో 30 శాతం పెరుగుదల నమోదైందన్నారు. మిగిలిన రెండు నెలల కాలంలో 35 కోట్లు ఉత్పత్తి సుంకాలను వసూలు చేసే అవకాశం వుందని వివరించారు. అనంతరం కమిషనర్ ' సెంట్రల్ ఎక్సైజ్ డే ' కేక్ కట్ చేసి, ఉద్యోగులకు తినిపించారు. ఈ సందర్భంగా బెంగుళూరులో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగిన 54 వ ఆల్ ఇండియా సెంట్రల్ రెవెన్యూ క్రీడా పోటీలలో రజిత పతకాలు సాధించిన పి.వెంకటాచలం, పి.వెంకటేశ్వర్లు ను కమిషనర్ నరసింహారెడ్డి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. వెంకటేశ్వర్లు వంద మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం సాధించగా, వెంకటాచలం 40 ప్లస్ సింగిల్స్, డబుల్స్ లో రెండు రజిత పతకాలు సాధించి శాఖకు గర్వకారణంగా నిలిచారని కమిషనర్ పేర్కొన్నారు. వారు వృత్తి పరమైన బాధ్యతల్లోనే కాకుండా క్రీడల్లోను ప్రతిభ చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు బి.ఆనందకుమార్, ఎం.నాగరాజు, బి.రవికుమార్ సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఎం.గిరిబాబు, పి.నాగేశ్వరరావు, సిహెచ్.ఈశ్వర్, కాకర్ల తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్నా క్యాంటీన్ లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. సోమవారం మధ్యాహ్నం కృష్ణలంక జాతీయ ప్రధాన రహదారి వద్ద గల అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. అక్కడున్న ఆహార నాణ్యత ప్రజలను అడిగి తెలుసుకున్నారు, కిచెన్ లో పరిశుభ్రతను స్వయంగా వీక్షించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని తాగునీరు సౌకర్యం నిరంతరాయంగా ఉండాలని వాడుక నీటి పైపులైన్‌లో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, అన్న కంటిలో ఆహారం కోసం వచ్చే ప్రజలు బయట కూడా టేబుల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఆలపాటి గెలుపు ఖాయం

### చారిత్రాత్మకమైన మెజార్టీ కొరకు ప్రచారం : బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త బండి రామకృష్ణ సోమవారం మచిలీపట్నంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి కూటమి ప్రభుత్వ అభ్యర్థిని గెలిపించాలని కోరారు అపార అనుభవం ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు,పట్టభద్రులు, నిరుద్యోగ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు పట్టభద్రుల ఓటు కలిగిన ప్రతి ఒక్కరు ఉదయం 8 నుండి సాయంత్రం4.వరకు పోలింగ్ జరుగుతుందని తమ ఓటును వినియోగించుకోవాలని బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తారని ఎన్నికల అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకుని తమ ఓటును నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, డివిజన్ ఇన్చార్జిలు పళని కోటిరెడ్డి,బండి కరుణా కర్,శాయన శివయ్య,కోలపల్లి గణేశ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దూలాస్ సంస్థ రూ.20వేల ఆర్థిక సహాయం



**నందిగామ, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్:** నేతాజి నగర్ వివేకానంద స్కూలు ప్రక్కన నివాసముంటున్న షేక్ మీరాఖాన్ భార్య పఠాన్ మదార్ బి గతకొన్ని నెలలుగా పక్ష వాతముతో మంచములోనే ఉంటున్న విషయం తెలుసుకుని దూలాస్ ట్రస్టు, నందిగామ చర్చ్ ఆఫ్ క్రిస్ట్ సొసైటీ అధినేత డా. పగిడిపల్లి మణిఆనంద్ చూచి చలించి మీరా ఖాన్ మందులకు గాను ఆర్థిక సహాయము 20 వేల రూపాయలను వారికి అందించారు. కుటుంబ సభ్యులు సంతోషించారు.ఈ కార్యక్రమంలో డా. పగిడిపల్లి దేవ సహాయం, పగిడిపల్లి రత్నవినోద్, పగిడిపల్లి జ్ఞాన వర కుమార్ పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999